# పేతురు రెండవ పత్రికనందు అతని ఆలోచన సరళిని అనుసరించుట

## Following Peter's Train of Thought in His Second Letter

### ఉపోద్ఘాతము

ఈ పాఠము యొక్క గురి పేతురు రెండవ పత్రిక విషయము యొక్క నిర్మాణ మును అనుసరించుట. రోమా సామ్రాజ్యములో మొదటి శతాబ్దములో పత్రికలు వ్రాయుట కొరకు అతడు ప్రామాణిక రూపమును ఉపయోగించినాడు. రెండవ పత్రికనందు పేతురు తనను తాను పరిచయము చేసికొనుట, గ్రహీతలను గుర్తించుట, కృపా సమాధానముల ప్రకటన మరియు ప్రార్థన చర్చించబడినవి. ఈ వరుస పత్రికల రచయిత యొక్క ఊహ, లోకములోని అబద్ధ బోధకులు మరియు నాస్తిక అపహాసకులను వడపోయుట కొరకు సంఘమును సిద్ధపరచుటకు పేతురు, తన మొదటి పత్రికను మరియు రెండవ పేతురు మొదటి అధ్యాయమును వ్రాసినాడు. దయచేసి 2 పేతురు రెండు, మూడు అధ్యాయములను చదువుము. మన మనస్సునందు అతని ఊహతో పత్రికలోని విషయము ద్వారా అతని ఆలోచనలను అనుసరించుదము.

### పాఠము

**2 పేతురు 1:3, 4.** ఈ లేఖన భాగమునందు ఆలోచన, గ్రహీతలు మొదటి పత్రిక చదివిన తరువాత, వారు దానిపై ఆలోచించునట్లు, అది ఆత్మ సంబంధమైన స్థాయి కలిగినదై యుండవచ్చును. అతడు మరణించిన తరువాత సాతాను బలగములు సంఘములపై దాడి చేయవచ్చును. క్రైస్తవులని చెప్పుకొను దుష్ట ప్రజల అపాయముల నుండి తప్పించు కొనుటకు ప్రతి సంఘసభ్యుడు వ్యక్తిగతముగా సిద్ధపడుటకు పేతురు వ్రాసినాడు. ఈ ప్రజలు మరియు కొందరు సభ్యుల దురాశ పోకడ పేతురు హృదయములో బహు భారమును నింపినది (యాకోబు 1:13-15). వారు తప్పించుకొనవచ్చును కాని కేవలం దైవత్వము యొక్క "దేవస్వభావమునందు పాలివారు" అయితే తప్పించుకొనగలరు. "మొట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరవిషయమై ఆలోచన చేసికొనకుడి" రోమా 13:14 అని పౌలు చెప్పిన విధముగానే ఇది ఉన్నది.

నూతన జన్మలో "జీవముగల నిరీక్షణ"ను గూర్చి గ్రహీతల మనస్సులను సేద దీర్చుట వలన అతని మొదటి పత్రికను ప్రారంభించినాడు (1 పేతురు 1:3). సమాధికి అవతల, క్రైస్తవులు ఉన్నతావసరతల తృప్తికలిగియుండుట కొరకు "జీవముగల నిరీక్షణ" ఒక మార్గముగా ఉన్నది. యేసు తిరిగి వచ్చినప్పుడు, వారు ఎవరో, వారి సహజ అవసరతలైన "మెప్పు, మహిమ మరియు ఘనత" 1 పేతురు 1:7; 2:9, 10 ఎలా తృప్తిపరచ బడతాయో సంఘ సభ్యులు ఎరుగవలసిన అవసరమున్నదని పేతురుకు తెలుసు. దైవ స్వభావములో పాలివారగుటకు, జీవముగల నిరీక్షణ వారిని మరియు నేటి క్రైస్తవులను ప్రభావితం చేస్తుంది. దైవ స్వభావముతో క్రైస్తవులు దేవుని ఎరుగగలరు (యోహాను 17:3). తీర్పు దినమున యేసు వారిని ఎరిగియుంటాడు (మత్తయి 7:21-23). దేవుని దైవ స్వభావము కలిగిన క్రైస్తవులు "మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడుటకు" 2 పేతురు 1:11, భిన్నత్వములేని గురిగా "జీవముగల నిరీక్షణ" ఉంటుంది. వాస్తవమునకు మన నిరీక్షణ, దేవుని రాజ్యమును, నిత్యజీవమును స్వతంత్రించుకొనుట.

**1:5-7:** "ఆ హేతువుచేతనే మీ మట్టుకు మీరు పూర్ణజాగ్రత్త గలవారై విశ్వాస మందు..." వారి రక్షణ కొరకు వారి విశ్వాసము ప్రారంభ మెట్టు, ఇక్కడే పేతురు, "సంపూర్ణ ఆలోచన చేయుటకు వారిని పురికొల్పుట" ప్రారంభించినాడు (2 పేతురు 3:2). ఆయన చెప్పిన దానిని అభినందించుటకు, పేతురు తన మొదటి పత్రికలో ప్రకటించిన మరియు పైన చెప్పబడిన వీటన్నిటి సంబంధములో, మన విశ్వాసపు స్థితిని మనము పరీక్షించుకొనవలసిన అవసరము ఉన్నది. విశ్వాసము మన గురి కాదు. దేవునికి సేవ చేయుటకు విశ్వాస్యత మరియు సమర్పణ రెండును మన విశ్వాసము యొక్క నమ్మకము. ఆయన వాగ్దానము చేసినవి చేయగలడని, ఆయన వాగ్దానము నందు మరియు ఆయన శక్తినందు మనము విశ్వాసము కలిగియున్నాము (రోమా 4:19-21). "దైవస్వభావములో" పాలివారవుట మన గురి. దేవుని కుటుంబములో ఉండుట యొక్క సారాంశమిది (హెబ్రీ. 2:11).

"ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున," పేతురు 1:3 ఇది మన విశ్వాసము. మనకు "ఆయనను గూర్చిన జ్ఞానము" ఉన్నందున అది మనకు తెలియజేయబడినది. ఆయన తన మహిమ మరియు దయాళుత్వమును బట్టి మనలను పిలిచియున్నాడు. ఈ పిలుపు ద్వారా మనము "అత్యధికము మరియు శ్రేష్ఠమైన వాగ్దానములను" పొంది వాటిని అంగీకరించియున్నాము. ఇది మన విశ్వాసము. పేతురు, మొదటి పత్రికలోని ఈ శ్రేష్ఠమైన వాగ్దానముల యొక్క చివరి వాగ్దానముగా, క్రైస్తవుల స్వాస్థ్యమును పరిచయము చేసినాడు (1 పేతురు 1:4). క్రైస్తవుల స్వాస్థ్యము "మన విశ్వాస ద్వారము" మన భౌతిక మరణమును దాటి ఉంటుంది. అది "మన ఆత్మలరక్షణ" యొక్క గురిగా పనిజేస్తుంది (1 పేతురు 1:9). దేవుని రాజ్యమునందలి నిత్యజీవములో మన స్వాస్థ్యము యొక్క నిరీక్షణ, ఆ గురిని సాధించుటకు మన సామర్ధ్యములన్ని కలసి మన ఆత్మలకు సేవ చేస్తాయి. మన ఆత్మల కొరకు దేవుడను గ్రహించిన సామర్థ్యములు, మన మనస్సులు, హృదయములు, మనసాక్షులు మరియు మన

శరీరములు. మన ఆత్మల రక్షణ కొరకు అవన్నీ కలిసి పనిజేసినప్పుడు, మనము మన నిరీక్షణ నెరవేర్పును కలిగియుంటాము. మన నిరీక్షణ మన ఆత్మల ఉన్నత అవసరతల తృప్తి కొరకైనది (మత్తయి 6:25; రోమా 8:23-25).

క్రింది ఆరోగ్యవైఖరులకు వారి "జీవము యొక్క ఆత్మీయ విశ్వాస దృక్పథమును" జత చేసికొమ్మని పేతురు గ్రహీతలను ప్రోత్సహించినాడు. తెలుగు బైబిలులో, తెలుగులోనికి తర్జమా చేయబడిన గ్రీకు మాటల నిర్వచనమునకు ఆధారము Vines Expository Dictionary of Biblical Words.

- **దైవికమైన**-theios, విశేషణము (theos (God దేవుడు) నుండి), ఇక్కడ దైవశక్తి యొక్క అని వాడబడినది. అపొ. కార్య. 17:29లో 'దేవత్వమునకు" నామ వాచకముగా వాడబడినది.
- **జీవము**-zoe, psuche, కాదు. యోహాను 10:10, 11 చూడుము. "జీవము (zoe) కలుగుటకు నేను వచ్చితిని" వ.10; "మంచికాపరి తన ప్రాణము (psuche) పెట్టును" వ.11.
- **భక్తి**-eusebeia, రెండు మాటలు eu-మంచి; sebomai-భక్తిగా నుండుట. క్రైస్తవులు దేవుని ప్రసన్నత ఎరిగినవారైయుండవలెను మరియు ఆయనను సంతోషపరచు దానిని మనము చేయవలెను. 2 పేతురు 1:3-6 చూడుము.
- **అనుభవజ్ఞానము**-epignosis, పూర్తిగా వివేచించు, ఒప్పుకొనుట.
- మహిమ-doxa, (dokeo - కనబడుట నుండి). ప్రాథమికముగా ఒక ఉద్దేశము, అంచనాను సూచిస్తుంది. మంచి ఉద్దేశము నుండి ఘనత ఫలితముగా వస్తుంది. ఒక వ్యక్తి ఏదైనా సాధించి, తాను సాధించిన దానిని బట్టి ఇతరులు అతనిని మెచ్చు కొనినప్పుడు, మహిమ పొందుతాడు. చిన్న పిల్లలను గమనించినట్లయితే, చిన్న పిల్లలకు ఇలా జరగటం మనం చూస్తాము. మహిమ కొరకైన వారి అవసరత, సహజ అవసరత, అలాగే వారు ఏదైన సాధించ వలెనన్న అవసరత కూడ, ప్రజలకు సాంఘీక అవసరత అను సహజ అవసరం కూడ కలదు; కాబట్టి తలిదండ్రులలో, ఇతరలలో వారు సాధించిన దానిని బట్టి పిల్లలను మెచ్చుకొనినప్పుడు, అదివారి సాంఘిక అంగీకరము మరియు మహిమకొరకైన అవసరతలను తృప్తి పరుస్తుంది.
- **సద్గుణము** arete, మగతనము/పౌరుషము, శ్రేష్టత, నిజమైన ఘనత, నైతిక మంచితనము. 2 పేతురు 1:3, 5 చూడుము.
- **ఆశానిగ్రహము**-egkrateia, ఎడతెగక తనను తాను నియంత్రించుకొనుట.
- **సహనము**-hupomone, ఎడతెగక ఓర్పు కలిగి ఉండుట (వేచి ఉండుట).
- **సహోదరప్రేమ**-philadelphia-సహోదర అభిమానము. సహవాసములోవలె బాధ్యతాయుత మైన ప్రేమ.
- ప్రేమ- agape. బాహ్య స్పందన లేకుండ కలిగియుండు ప్రమాణిక ప్రేమ. రోమా 5:5 చూడుము.

**1:8, 9.** యాకోబు 1:22-25; 2:14-19లో యాకోబు వివరించిన అంశము ఇదే. ఒక వ్యక్తి చేయు దానికి మరియు అతడు/ఆమె విశ్వాసము మధ్య సంబంధమును పేతురు సూచించినాడు. మన సఫలతలో మరియు పునరుత్పత్తిలో మన విశ్వాసము తెలియపరచబడుతుంది (యాకోబు 2:18). ఫలవంతమైన మరియు ఉత్పాదకమైన క్రైస్తవుల క్రియలు దేవుని సంతోషపరుస్తాయి. ఈ క్రియలు తీర్పు దినమున చర్చించబడతాయి. (1 పేతురు 4:17; రోమా 2:6-11; 2 కొరింథీ. 5:10; హెబ్రీ. 6:7, 8).

**1:10, 11.** పిలుపు-klesis మరియు ఏర్పాటు-ekloge. "దేవుడు తన స్వమహిమ మరియు మంచితనమును బట్టి," సాతాను రాజ్యములో నుండి ప్రజలను పిలుచు చున్నాడు (2 పేతురు 1:3). దేవుడు ఎన్నుకొంటాడు. కడుగుకొనుటకు, పవిత్రపరచు కొనుటకు మరియు నీతిమంతులుగా తీర్చబడుటకు మారుమనస్సు పుట్టించు విశ్వాసము కలిగియున్నవారిని దేవుడు ఎన్నుకొంటాడు (1 కొరింథీ. 6:11). లోకములోని ప్రజల నుండి ఆయన "క్రైస్తవులను ఏరుకొంటాడు." వారి మహిమావ సరత యొక్క తగిన నెరవేర్పుగా, ఆయన మహిమనందు విశ్వాసముంచ నిర్ణయించుకొనిన వారిని ఆయన ఎన్నుకొంటాడు. దేవుని మహిమనందు మరియు మంచితనమునందు మనము విశ్వాసము కలిగియుండుటవలన, క్రైస్తవులు "ఏర్పరచబడిన దేవుని ప్రజలు." 5-7 వచనాలలోని వైఖరులకు మన విశ్వాస్యతను జతచేయుట కొనసాగించినట్లయితే, "మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములోనికి" సమృద్ధియైన ఆహ్వానపు వాగ్దానము కలిగియున్నాము (2 పేతురు 1:11). యేసుక్రీస్తుకు రాజు, ప్రధాన యాజకుడుగా పరిపాలన ఇవ్వబడిన "క్రీస్తునందు," క్రైస్తవులు దేవుని రాజ్యములోనికి మార్చబడియున్నారు. ఇది మన క్రొత్తజన్మనందు సంభవించును; అయిన ప్పటికి, ఈ రాజ్యపు నిత్యత్వమును మనమింక స్వతంత్రించుకొనలేదు.

**1:12-15.** మొదటి పత్రికలో పేతురు ప్రారంభించిన చర్చను అతడు ముగించినాడు. "భూమిమీద వారి భవిష్యద్ జీవితములో ఏదైతే సాతానుడు వారి మీదకు విసరుతాడో" దాని కొరకు గ్రహీతలను సిద్ధపరచుట అతని యొక్క గురి. "తన సొంత గుడారమును విడిచిపెట్టవలెనని" ప్రకటించుట ద్వారా అతని ప్రోత్సాహమునకు ఒక భావోద్రేకమైన అగ్నికణమును జతచేసినాడు. "వాస్తవ సంగతిగా" అతడు తన భౌతిక మరణమును ప్రకటించినాడు. "వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను" అను వాక్యము మూడవ అధ్యాయము మొదటి రెండు

వచనములకు ఎలా సంబంధించి ఉన్నదో గమనించండి. పత్రికలు వ్రాయుటకు ఇదే ముఖ్య ఉద్దేశము. అతడు వ్రాస్తూ ఉన్న సమయములో వారికున్న సమస్యలను ఎకరువు పెట్టుటకు అతడు పత్రికలు వ్రాయుటలేదు. దుష్ట మరియు నాస్తిక ప్రజల నుండి వారెదుర్కొను భవిష్యద్ సవాళ్ళ కొరకు వారిని సిద్ధపరచుటకు వ్రాసియున్నాడు.

**1:16-18.** పేతురు ప్రోత్సాహము మరియు హెచ్చరికకు అధిక విలువను జతచేయుటకు ప్రత్యక్ష్య సాక్ష్యపు కథను అతడు జొప్పించియుండవచ్చును. లూకా 9:28-36 చూడు.

**1:19-21.** పేతురు జీవిత కాలమునందు ప్రవక్తల వాక్కులు నెరవేర్చబడినవి (1 పేతురు 1:11). వారి సంపూర్ణ మహిమ వారు పొందకముందు గ్రహీతలు కూడ "కొద్దికాలము" శ్రమలనుభవించ వలసియున్నది (2 కొరింథీ. 1:3-7). ప్రవక్తలు, యేసు "పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడుచుండగా," వారి చిత్తమునకు గాక దేవుని చిత్తమునకు వారు సమర్పించుకొనియున్నారు.

సంఘముపై సాతానుడు త్రోయబోవు వ్యతిరేకతను గూర్చి ముందుగా చెప్పుటకు పరిశుద్ధాత్మద్వారా అతడెలా ప్రభావితుడయ్యాడో, పేతురు నుండి వినుటకు మన మిప్పుడు సిద్ధపడి ఉందాము. అతని పత్రిక గ్రహీతలకు, వ్యతిరేకత ఇంకా స్పష్టముగా రాలేదు కాని వస్తూఉంది. యూదా చెప్పినట్లు, సాతానుడు ఇంతకుముందే కొంతమంది సంఘ సభ్యులను మ్రింగివేసి యున్నాడు. చివరి రెండు అధ్యాయములలో పేతురు ప్రవచించబోయే వాటిని, దేవుని ప్రజలు రెండు శతాబ్దములు ఓర్పుతో సహించియున్నారు.

**2:1-3.** అబద్ధ బోధకులు, కల్పితములు చెప్పువారు మరియు లోభులైన ప్రజలు వరుసకట్టి వస్తున్నారు. దేవుడు వారి శిక్షను ఇంతకు మునుపే నిర్ణయించియున్నాడు.

**2:4-12.** "ఒక్కసారి కృపలో ఉంటే ఎల్లప్పుడూ కృపలో ఉన్నట్లే," అను బోధకు దేవుడు కర్తకాదు. అదే ఋజువును పేతురు, యూదాలు ఇస్తున్నారు; అది పాపము చేసిన దేవదూతలు, జలప్రళయములో మరణించిన ప్రజలు, మరియు సొదొమ, గొమొఱ్ఱాలు. పేతురు సూచన: దేవునితో సహవాసము కలిగియుండు అవకాశముగల ప్రజలు, దేవదూతలు కూడ, వారి కొరకైన దేవుని చిత్తమునందు వారు తప్పిపోయినప్పుడు, ఆయన యొక్క రక్షణను, సహవాసమును కోల్పోయినారు. "మలినమైన దురాశకలిగి శరీరానుసారముగా నడుచుకొనుచు, ప్రభుత్వమును నిరాకరించు" వారికి ఇది ముఖ్యముగా వాస్తవము (2 పేతురు 2:10).

**2:13-16.** ఈ పాపులు బిలామువలె దుర్నీతి వలన కలుగు బహుమానమును ప్రేమించు వారైనప్పటికిని, వారింక సంఘముతో కలసి విందు భోజనములను కోరుతున్నారు. సంఘము వారికి డబ్బులివ్వవలెనని కోరు దురాశపరులైన ప్రజలు సంఘమును ఎందుకు ఒప్పించుచున్నారో మన మర్థము చేసికొనవచ్చును, అయితే క్రైస్తవులను దూషించవలసిన అవసరం నాస్తికులు ఎందుకు కలిగియున్నారు?

**2:17-19.** "తామే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టి వారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేని వలన జయింపబడునో దానికి దాసుడగునుగదా" పాపము యొక్క శక్తిని గూర్చి యేసు ఈ సత్యమును పేతురునకు బోధించియున్నాడు (యోహాను 8:34).

**2:20-22.** భూమిమీద గొప్ప వికారమైన దృశ్యము: ఒక క్రైస్తవుడు, "మరల వాటిలో చిక్కుబడి వాటిచేత జయింపబడిన యెడల, వారి కడవర స్థితి మొదటి స్థితికంటె మరి చెడ్డదగును."

**3:1-2.** రెండు పత్రికలు ఎందుకు వ్రాసినాడో పేతురు ప్రకటించియున్నాడు. మూడవ సారి "ప్రియులారా" అను శుభవచనమును ఉపయోగించుట గమనించుము. ముగింపులో అతడు దీనిని మరి రెండుసార్లు ఉపయోగించినాడు. ఏర్పరచబడినవారిగా అన్యుల ముందు జీవించుటను గూర్చి సంఘమును ప్రోత్సహించుట ప్రారంభించినప్పుడు, ఇదే శుభవచనమును అతడు ఉపయోగించినాడు (1 పేతురు 2:11). దేవుని చిత్తప్రకారము లోబడుటకు సిద్ధపడవలసిన అవసర తను గూర్చి చెప్పిన సందర్భములో, గ్రహీతలను వివిధ దృశ్యముల ద్వారా నడిపించినాడు (1 పేతురు 2:13; 4:11). క్రైస్తవులుగా శ్రమపొందుటపై తన ప్రసంగమును ప్రారంభించుటకు ఈ ప్రియమైన స్నేహపూర్వక శుభవచనమునే పేతురు ఉపయోగించినాడు (1 పేతురు 4:12). ఈ సంగతి అంత తేలికకాదు అని గ్రహీతలకు చెప్పుటకు పేతురు "ప్రియులారా" అని ఉపయోగించియుండవచ్చును; అయినప్పటికి, నీవు లోబడినట్లయితే నీకు మంచిది. మహిమ నిన్ను వెంబడిస్తుంది.

**3:3-13.** యుగాంత శాస్త్రము: అతని మొదటి పత్రికలో ముందుగా పేతురుపరిచయము చేసిన అంశము ఇదే. Eschatos అనగా చివరి, అన్నిటికంటె కడపటి. ఇది ప్రపంచ ముగింపును గూర్చి లేక చివరి సంగతులను గూర్చి; అనగా యేసు రెండవ రాకడ, పునరుత్థానము, తీర్పుదినము మరియు క్రొత్తయుగము, అను వాటిని గూర్చినది.

> *ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని అవసరమును బట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచముకాలము మీకు దుఃఖము కలుగు చున్నది. నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నదిగదా? దాని కంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణ మగును*
> *1 పేతురు 1:6, 7*

పైన చెప్పిన ఆలోచనలో పేతురు మూడు తత్వములను జతపరచినాడు: న్యాయ బద్ధమైన శ్రమ, పొగడ్త కొరకైన మానవ సహజ అవసరత, మహిమ, ఘనత మరియు (apokalupsis) యేసు భవిష్యద్ ప్రత్యక్షత. క్రైస్తవ జీవితములో అవి ముఖ్య కారకములు. అతని పత్రికలలో అంతే ప్రాముఖ్యమైన ఇతర తత్వములను పేతురు కారకములుగా సూచించినాడు; అయితే వీటిని, "పతనమైన మానవుని" కొరకు సువార్త ప్రకటనలో బోధింపవలెను. ఆదాము హవ్వలు నిబంధన మీరిన తరువాత మానవ శ్రమ, యేసుక్రీస్తు రాకడ అవసరమైనవి. ఆదాము హవ్వలు పతనము కాక మునుపు, సహజ అవసరమైన మెప్పు, మహిమ, ఘనత ఆదాము హవ్వలనందు సృజింపబడినవి. వారు పడిపోవుటవలన; "అందరియెడల కరుణచూపవలెనని, దేవుడు అందరిని అవిధే యతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు" రోమా 11:32. మన సహజ అవసరతలకు తృప్తిని కలిగిఉండుటకు యేసు మనకు సహాయపడుటకు వచ్చియున్నాడు (మత్తయి 6:33). విశ్వాసులైన క్రైస్తవుల ఉన్నత సహజ అవసరతలైన మహిమ, ఘనత, సమాధానము (రోమా 2:10) యొక్క నిరీక్షణను తృప్తిపరచుటకు యేసు మరల రాబోతున్నాడు.

నాస్తికులు కచ్చితముగా కనిపిస్తారు, అలాగే యేసు కనిపిస్తాడు. మానవ వివేకము నాధారము చేసికొని వారు వారి విశ్లేషణలను వినిపిస్తారు; అయితే దేవుడు మానవ జ్ఞానమునకు అందని వివిధ పనిముట్లతో పనిజేస్తాడు.

**3:14-16.** క్రైస్తవులు, "నీతిమంతుల గృహమైన క్రొత్త అవకాశము, క్రొత్త భూమి కొరకు ఎదురుచూస్తున్నారు." కాబట్టి మనము "చేయు ప్రతి ప్రయత్నము నిష్కళంకము గాను, నిందా రహితముగాను కనబడవలెను మరియు మనము ఆయనతో సమాధా నము కలిగియుండవలెను." ప్రభువు యొక్క దీర్ఘశాంతము, అన్నికాలములలో, అన్ని తరములలో మానవజాతి రక్షణకు కావల సిన సమయమును అనుగ్రహించినది. మన మిప్పుడు అంత్యదినములలో ఉన్నాము. యేసు ఇంకను రాలేదు, అయితే ఆయన వస్తాడు: "ఆ దినమున ఆకాశములు రవులుకొని లయమైపోవును, పంచ భూతములు మహావేండ్రముతో కరిగిపోవును" 2 పేతురు 3:10-12. పేతురు మరణించక ముందు "ఏర్పరచబడిన వారికి" వ్రాసిన తన చివరి పత్రిక యొక్కసంక్షేప ఆలోచనల యొక్క ముగింపు ఇది.

**3:17, 18:** పత్రికా రూపములో, ఆరవ సంగతి ముగింపు.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. తీర్పు దినమున మనము యేసును కలిసినప్పుడు "దైవ స్వభావము" కలిగి యుండుట యొక్క విలువ ఏమిటి?
2. "జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున" క్రైస్తవులు "దైవ మహిమ" కలిగియుండుట ఎలా వివరించబడుతుంది?
3. 2 పేతురు 1:5-7లో పేతురు క్రైస్తవుల విశ్వాసముతో ప్రారంభించి, వృద్ధిచెందు వరుస అను భవాల ద్వారా మనలను నడిపించినాడు. పేతురు ప్రకారము, ఈ అనుభవములో పాలివారైన అతని/ఆమె విశ్వాసము వారి ప్రవర్తనలో ఎలా బయలుపరచబడుతున్నది? "యేసు నడచి నట్లుగా వారి ప్రస్తుత మరియు భవిష్యత్ నడకను గూర్చి పేతురు వారికి కలిగించిన నమ్మిక యొక్క "భద్రత వలను" గుర్తించుము (1 యోహాను 2:6) రెండు, మూడు అధ్యాయములలో పేతురు చెప్పిన దాని కొరకు గ్రహీతలను సిద్ధపరచుటలో పేతురు యొక్క మొదటి పత్రిక మరియు రెండవ పత్రిక 1:11 వరకు అతని ముగింపు ప్రయత్న మెందుకయినది?
4. అతని రెండు పత్రికల ఉద్దేశమునకు సహకరించుటకు, 2 పేతురు 1:12-21లో పేతురు బయలు పరచిన వ్యక్తిగత చారిత్రక సమాచారము ఎలా పనిజేస్తుంది?
5. అబద్ధ బోధకులను ప్రోత్సహించుటను గూర్చి పేతురు ఆలోచన ఏమైయున్నది?
6. మానవ జాతి యొక్క ముగింపు కథను గూర్చి నాస్తికులు వారి ముగింపునకు ఎలావస్తారు?
7. విశ్వాసులైన క్రైస్తవుల కొరకు పేతురు వివరించిన యుగాంతపు దృశ్యమును వివరించుము.